నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

రఘునాథపాలెం, మే 16: ఫీడర్ నిర్వహణ, మరమ్మతు పనుల కారణంగా చిమ్మపూడి ప్రాంతంలో శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏఈ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఆ ప్రాంతంలో విద్యుత్ సరఫరా ఉండదని అన్నారు. రైతులు, వినియోగదారులు గమనించాలని కోరారు.

భూసారాన్ని పరిరక్షించుకోవాలి

వైరాటౌన్, మే 16: రైతులు భూసారాన్ని పరిరక్షించుకోవాలని వైరా కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త రవికుమార్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. రైతులు వేసవి వరి కోతలు పూర్తయిన తరువాత వరి గడ్డిని కాల్చవద్దన్నారు. పంటల కోత పూర్తయిన తరువాత ప్రతి ఏడాది 500 మెట్రిక్ టన్నుల అవశేషాలు ఉత్పన్నమవుతున్నాయని తెలిపారు. గడ్డిని కాల్చకుండా వేసవి దుక్కులు వేస్తే భూసారం పెరుగుతుందని, రైతులు ఈ విషయాన్ని తెలుసుకోవాలని పేర్కొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

కారేపల్లి, మే 16: మండల కేంద్రంలో ఇటీవల మృతిచెందిన కంచి రమేష్ కుటుంబానికి కమలాపురం గ్రామానికి చెందిన ఎన్నారైలు రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు. స్థానిక వైఎస్ఎన్ గార్డెన్‌లో గురువారం రమేష్ సంస్మరణ సభ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు హాజరై మృతుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

రాజసాయి మందిరంలో అన్నదానం

పెనుబల్లి, మే 16: మండలంలోని వీఎం.బంజరలో ఉన్న శ్రీరాజసాయి మందిరంలో గురువారం అన్నదానం నిర్వహించారు. దాతలు అందించిన విరాళాలతో అనాథలు, వృద్ధులు, వికలాంగులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

అన్నదానం నిర్వహిస్తున్న కమిటీ సభ్యులు

'రాయల'కు కన్నీటి వీడ్కోలు..

సత్తుపల్లి, మే 16: బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ రాయల వెంకటశేషగిరిరావు అంత్యక్రియలు గురువారం తల్లాడ మండలం మిట్టపల్లిలో జరిగాయి. అంత్యక్రియలకు ఖమ్మం పార్లమెంట్ సభ్యుడు నామా నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రతో పాటు మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య, పువ్వాడ నాగేశ్వరరావు, కొండబాల కోటేశ్వరరావుతో పాటు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, పలువురు ప్రముఖులు హాజరై భౌతికకాయానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం అంతిమయాత్రలో రాయల శేషగిరిరావు పాడెను ఎంపీలు నామా నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్ర మోసి తుది వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎంతోకాలంగా రాయలతో తమకు రాజకీయ అనుభవం ఉందని జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. తుదివరకు ఆయన పార్టీకి ఎంతో సేవ చేశారని, రైతు సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించిన నాయకుడని కొనియాడారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. తల్లాడ ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు, జడ్పీటీసీ దిరిశాల ప్రమీ, బీఆర్ఎస్ నాయకులు బోబోలు లక్ష్మణరావు, పాలెపు రామారావు, కట్టా అజయ్‌కుమార్, కనగాల వెంకట్రావు, భూక్యా ప్రసాద్, మందలపు అశోక్, తేజావత్ లావూ నాయక్, నాయకులు, కార్యకర్తలు అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

అంతిమయాత్రలో పాడె మోస్తున్న ఎంపీలు నామా, వద్దిరాజు

అంత్యక్రియల్లో పాల్గొన్న ఎంపీలు నామా, వద్దిరాజు

రాయల భౌతికకాయానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే సండ్ర

డెంగీ సీజన్‌ను సమర్ధవంతంగా ఎదుర్కోవాలి

మండల వైద్యాధికారి డాక్టర్ అల్తాఫ్

చింతకాని, మే 16 : రానున్న డెంగీ సీజన్‌ను అవగాహనతో పల్లెల్లో సమర్ధవంతంగా ఎదుర్కోవాలని మండల వైద్యాధికారి అల్తాఫ్ అన్నారు. గురువారం స్థానిక పీహెచ్‌సీ ఆధ్వర్యంలో పీహెచ్‌సీ నుంచి ఎంపీడీవో కార్యాలయం వరకు వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించి మండల పరిషత్ కార్యాలయంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండల వైధ్యాధికారి, ఎంపీడీవో రామయ్య మాట్లాడుతూ.. పల్లెల్లో ప్రతిఒక్కరూ తమ పరిసరాలను శుభ్రం చేయాలని, టైర్లలో, కూలర్లలో వర్షపు నీరు నిల్వ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమాల్లో సీహెచ్‌వో టీ వీరేందర్, సూపర్‌వైజర్లు వేమిశెట్టి కృష్ణారావు, పీహెచ్‌సీ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశాసిబ్బంది పాల్గొన్నారు.

చింతకానిలో ర్యాలీ నిర్వహిస్తున్న డాక్టర్, సిబ్బంది

బోనకల్ : ర్యాలీ నిర్వహిస్తున్న ఆరోగ్య సిబ్బంది

బోనకల్‌లో...

బోనకల్లు, మే 16 : డెంగీ వ్యాధి సోకకుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాలని డాక్టర్ వీ.ఇ.ప్రవంతి సూచించారు. గురువారం జాతీయ డెంగీ డే కార్యక్రమం సందర్భంగా ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రవంతి మాట్లాడుతూ.. రానున్న వర్షాకాలం సీజన్‌లో డెంగీ ప్రభలకుండా ప్రతిఒక్కరూ మంగళ, శుక్రవారాలు డీవాటరింగ్ సంపూర్ణంగా చేయడం ద్వారా వ్యాధి నుంచి కాపాడుకోవచ్చని, దోమలు పుట్టకుండా, కుట్టకుండా జాగ్రత్త పడాలన్నారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ సిబ్బంది పీ.శ్రీనివాసరావు, సీహెచ్‌వో, సూపర్‌వైజర్లు, సిస్టర్లు, ఆశాలు పాల్గొన్నారు.

జాగ్రత్తలు పాటించాలి..

మధిర, మే 16 : మండలంలోని దెందుకూరు పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ పృథ్వీనాయక్, పారామెడికల్ సిబ్బంది ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ తరపున జాతీయ డెంగీ డే కార్యక్రమంలో భాగంగా గురువారం ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి డెంగీ వ్యాధిపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ పారామెడికల్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎర్రుపాలెంలో...

ఎర్రుపాలెం, మే 16 : జాతీయ గీ దినోత్సవం సందర్భంగా బనిగండ్లపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ శశిపూర్ణ ఆధ్వర్యంలో గురువారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. డెంగీ వ్యాధి నివారణ ఒక్కటే మార్గమని, వ్యాధి ఏడీస్ ఈజిప్ట్ అనే దోమ కుట్టడం వల్ల వస్తుందని, వ్యాధి తీవ్ర తలనొప్పి, జ్వరం, శరీరంపై దద్దుర్లు, కండరాలు, కీళ్ల నొప్పులు వంటి లక్షణాలు కలిగి ఉంటాయన్నారు. కార్యక్రమంలో సీహెచ్‌సీ కాంతమ్మ, హెచ్ ఈవో సదాశివరావు, సూరప్‌వైజర్ జే.వెంకటేశ్వరరావు, హెల్త్‌అసిస్టెంట్ శాయిరెడ్డి, సుధాకర్, అశోక్, ఆశాకార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్లీజ్ అంకుల్.. లారీలకు బొగ్గు లోడింగ్ ఇవ్వండి

లారీ యజమానుల పిల్లల ప్రదర్శన

సత్తుపల్లి టౌన్, మే 16: జీఎం అంకుల్.. మా లారీలకు బొగ్గు లోడింగ్ ఇవ్వండి.. మమ్ములను కాపాడండి అంటూ.. సత్తుపల్లి సింగరేణి బొగ్గు తోలకం లారీ యజమానులకు చెందిన పిల్లలు గురువారం ప్లకార్డులతో జీఎంను వేడుకున్నారు. సత్తుపల్లిలో 'ప్లీజ్ అంకుల్స్...ప్లీజ్ అంకుల్స్ మా లారీలకు లోడింగ్ అవకాశం కల్పించండి' అని ప్లకార్డులు చేతబూని వినూత్న రీతిలో ప్రదర్శన నిర్వహించారు. పట్టణంలోని సింగరేణి జీఎం కార్యాలయానికి చేరుకుని జీఎం షాలెంరాజుకు చిన్నారులు వినతిపత్రం అందజేశారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్‌కు కూడా వినతిపత్రం ఇచ్చి తమ ఆవేదనను వెలిబుచ్చారు.

జీఎం షాలెంరాజుకు వినతిపత్రం ఇస్తున్న చిన్నారులు

స్థానిక లారీలకు అన్యాయం జరగనివ్వను : జీఎం షాలెంరాజు

లారీ యజమానుల సమస్యలను చిన్నారుల ద్వారా తెలుసుకున్న జీఎం షాలెంరాజు మాట్లాడుతూ.. స్థానిక లారీ యజమానులకు అన్యాయం జరగదని స్పష్టమైన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో లారీ యజమానుల సంఘం అధ్యక్షుడు కొండపల్లి రమేష్‌రెడ్డి, కార్యదర్శి కిజర్, మాజీ యజమానుల సంఘం అధ్యక్షుడు పీఎల్.ప్రసాద్, మౌలాలి, చిన్నంశెట్టి సూరిబాబు, ఐ.శ్రీను, చిన్నంశెట్టి శ్రీనివాసరావు, రఫీ, మునీర్ తదితరులు పాల్గొన్నారు.

బీమా నగదు అందజేత

ఎర్రుపాలెం, మే 16 : మండలంలోని రాజులదేవరపాడు గ్రామానికి చెందిన నల్లగంగుల నాగేంద్రమ్మ ఇటీవల అనారోగ్య కారణాలతో మృతిచెందారు. నాగేంద్రమ్మకు అయ్యవారిగూడెం సహకార సంఘంలో సభ్యత్వం ఉండడంతో ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.50 వేల ఇన్సూరెన్స్ నగదును ఆమె కోడలు వెంకటరత్నంకు సొసైటీ అధ్యక్షుడు ఎ. సాంబశివరావు, బ్యాంకు మేనేజర్ మగినం వీరభద్రరావు అందించారు.

వేసవి దుక్కులు చేసుకోవాలి

కొణిజర్ల, మే 16: ఎండాకాలంలో రైతులు వేసవి దుక్కులు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి బాలాజీ అన్నారు. గురువారం మండలంలోని మేకాలకుంట గ్రామంలో రైతులకు వేసవి దుక్కులపై అవగాహన కల్పించారు. పంట పూర్తయిన తర్వాత పంట అవశేషాలను కాల్చకుండా వేసవి దుక్కులు చేసుకోవడం వల్ల పంట అవశేషాలు మట్టి కింద పడి కుళ్లిపోతుందని, ఆర్గానిక్ కార్బన్ శాతం పెరుగుతుందన్నారు. వేసవి దుక్కులు చేసేటప్పుడు పంటలో ఉన్న చీడపీడలు, లార్వాలు భూమిపై పొరల్లోనే ఉంటాయని, పొలం దున్నినప్పుడు అవి అన్నీ పైకి వస్తాయని, అప్పుడు వాటిని పక్షులు, కొంగలు ఏరుకొని తింటాయన్నారు. దీనివల్ల వానాకాలం పంటలకు చీడపీడల బెడద తగ్గుతుందన్నారు. తక్కువ వర్షం వచ్చినా భూమి గుల్లబారి ఉండడం వల్ల తేమ నిల్వ ఉంచుతుందన్నారు. కార్యక్రమంలో ఏఈవో అఫ్రీన్, రైతులు పాల్గొన్నారు.

రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏవో బాలాజీ

నాణ్యమైన విత్తనాలనే సరఫరా చేయాలి

కృత్రిమ కొరత సృష్టించే వారిపై కఠిన చర్యలు తప్పవు

డీలర్లు, అధికారుల సమీక్షలో డీఏవో విజయనిర్మల

ఖమ్మం వ్యవసాయం, మే 16: వానకాలం సీజన్‌లో రైతులకు నాణ్యమైన విత్తనాలనే అందజేయాలని ఖమ్మం జిల్లా వ్యవసాయశాఖ అధికారి (డీఏవో)విజయనిర్మల సూచించారు. విత్తన కంపెనీల డీలర్లు, వ్యవసాయ శాఖ అధికారులతో ఐడీవోసీలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. వానకాలం సీజన్ సమీపిస్తున్నందున పత్తి, మిరప, మొక్కజొన్న, వరి విత్తనాలు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. రైతుల అవసరాలకు తగ్గట్టుగా నిల్వలను సిద్ధం చేసుకోవాలన్నారు. కృత్రిమ కొరత సృష్టించి రైతులను తప్పుదోవ పట్టించే డీలర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఏ ఒక్క రైతుకూ విత్తనాల కొరత రానీయొద్దని అన్నారు. విత్తనాలను రైతులకు విక్రయించే సమయంలో అవసరమైన రసీదులను తప్పనిసరిగా అందజేయాలని ఆదేశించారు. నకిలీల విత్తనాలు విక్రయించినా, కృత్రిమ కొరత సృష్టించినా లైసెన్స్‌లు రద్దు చేస్తామని హెచ్చరించారు. వ్యవసాయ శాఖ అధికారులు శ్రీనివాసరెడ్డి, శ్రీనివాసరావు, విజయచంద్ర, నర్సింహారావు, కరుణశ్రీ, కిశోర్‌బాబు, చాయారాజ్ తదితరులు పాల్గొన్నారు.

నయాబజార్ ప్రిన్సిపాల్‌గా కేఎస్ రామారావు బాధ్యతల స్వీకరణ

ఖమ్మం ఎడ్యుకేషన్, మే 16: ఖమ్మం నయాబజార్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా కేఎస్ రామారావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతేడాది అక్టోబర్ 3న ఉన్నతాధికారులు ఆయనను జోగులాంబ గద్వాల జిల్లా గట్టు కళాశాల ప్రిన్సిపాల్‌గా బదిలీ చేశారు. దీంతో ఆయన హైకోర్టును ఆశ్రయించారు. ఈ క్రమంలో ఆయనను నయాబజార్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా కొనసాగించాలని ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. విద్యాశాఖ ఉత్తర్వులు మేరకు గురువారం ఆయన బాధ్యతలు చేపట్టారు. కేఎస్ రామారావు ప్రిన్సిపాళ్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్నారు. ఈ సందర్భంగా ఇంటర్ విద్య జేఏసీ, జీజేఎల్ఏ సంఘాల బాధ్యులు మధుసూదన్‌రెడ్డి, కళింక కృష్ణకుమార్, ఎంవీ గోనారెడ్డి, బాబూరావు తదితరులు హాజరై ఆయనకు అభినందనలు తెలిపారు.

నకిలీ విత్తనాలపై అప్రమత్తంగా ఉండండి : ఏవో వాణి

అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఏవో వాణి

కూసుమంచి, మే 16 : తొలకరి వర్షాలకు కురవడంతో దళారులు నకిలీ విత్తనాలను అధిక ధరలకు, లేబుల్ లేకుండా విత్తన సంచులు అమ్ముతుంటారని, అలాంటి వారి పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని ఏవో వాణి తెలిపారు. గురువారం ముత్యాలగూడెంలో రైతుల అవగాహన కార్యక్రమంలో ఏవో మాట్లాడారు. విత్తనాలు విక్రయించే వారి వద్ద తప్పని సరిగా బిల్లులు తీసుకోవాలని, వాడిన విత్తన సంచులు దాచిపెట్టాలను సూచించారు. విక్రయదారులు నకిలీ విత్తనాలు విక్రయిస్తున్నట్లు గమనిస్తే వెంటనే వ్యవసాయ, పోలీసు శాఖలకు సమాచారాన్ని ఇవ్వాలని అన్నారు. రైతులు భూ సార పరీక్షలు చేయించుకోవాలని కోరారు. వేసవిలో పంటల అవశేషాలను కాల్చ వద్దని దాని వల్ల మిత్ర పురుగులు చనిపోయి నష్టం జరుగుతుందన్నారు. ఏఈవో కిరణ్‌మయి తదితరులు పాల్గొన్నారు.

అనుమతులు లేకుండా మట్టి రవాణా చేస్తే కఠిన చర్యలు : డీఈ

సిబ్బందితో మాట్లాడుతున్న డీఈ

ముదిగొండ, మే 16 : అనుమతులు లేకుండా చెరువు మట్టి తోలకాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని నీటిపారుదల శాఖ మధిర డీఈ రాంబాబు హెచ్చరించారు. ముదిగొండలోని ఊర చెరువులో అనుమతులు లేకుండా వెంచర్లు, ఇటుక బట్టీలకు మట్టి తరలిస్తున్నారని గ్రామస్తుల ఫిర్యాదు మేరకు గురువారం ఆయన విచారణ చేపట్టారు. ఇప్పటి వరకు ఇచ్చిన అనుమతులు, ఎంత పరిమాణంలో మట్టి తరలించారనే విషయాలు సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. తరువాత ట్రాక్టర్ల యజమానులతో మాట్లాడుతూ.. వెంచర్లు, ఇటుక బట్టీలకు ఎందుకు మట్టి తోలారని ప్రశ్నించారు. జేసీబీ యజమానులు చెప్పినట్లు చేశామని మాకు ఏమీ తెలియదని చెప్పగా విచారణ జరపమని ఏఈని ఆదేశించారు. కొందరు జేసీబీ ట్రాక్టర్ యజమానులు కుమ్మక్కై వారు చెప్పిన ధరకే మట్టి తోలాలని బెదిరిస్తున్నారని, వేరే ట్రాక్టర్లను చెరువు వద్దకు రానివ్వడం లేదని రైతులు డీఈ దృష్టికి తీసురాగా ఆయన స్పందిస్తూ రైతుల కోసం అనుమతులు ఇచ్చామని వారిని ఇబ్బంది పెట్టవద్దని, ఎవరు ట్రాక్టర్‌తో వచ్చినా అడ్డుకుంటే చర్యలు తప్పవని అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేవలం రైతులు మాత్రమే మట్టి తమ పొలాలకు తోలుకోవడానికి తప్ప వాణిజ్య అవసరాలకు ఎలాంటి అనుమతులు లేవని తెలిపారు. ఇప్పటివరకు ఇచ్చిన అనుమతులు పూర్తయ్యాయని కొత్తగా ఎవరైనా దరఖాస్తు చేసుకుంటే పరిశీలిస్తామని, అనుమతులు లేకుండా ఎవరూ చెరువు మట్టి తోలినా చర్యలు తప్పవని అన్నారు. కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈలు వేణు, బగీరద బాబు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు సకాలంలో యూనిఫామ్ అందించాలి

అధికారుల సమావేశంలో ఖమ్మం కలెక్టర్ వీపీ గౌతమ్


సమావేశంలో మాట్లాడుతున్న ఖమ్మం కలెక్టర్ వీపీ గౌతమ్

మామిళ్లగూడెం, మే 16: ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల విద్యార్థులకు సకాలంలో యూనిఫామ్ అందజేయడానికి ప్రణాళికాబద్ధంగా కార్యాచరణ చేయాలని ఖమ్మం కలెక్టర్ వీపీ గౌతమ్ ఆదేశించారు. విద్యార్థులకు యూనిఫామ్ అందించే అంశంపై ఐడీవోసీలో గురువారం ఏర్పాటు చేసిన ఆయా శాఖల అధికారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ వసతిగృహాలు, గురుకులాల్లో చదివే విద్యార్థులందరికీ యూనిఫామ్ అందజేయడానికి విద్య, గ్రామీణాభివృద్ధి శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. జిల్లాలో మొత్తం 2,48,837 మంది విద్యార్థులు ఉన్నారన్నారు. వారిలో 1,15,980 మంది బాలురు, 1,32,857 మంది బాలికలు ఉన్నట్లు వివరించారు. మహిళా గ్రామైక్య సంఘాలతో యూనిఫామ్ కుట్టడానికి కార్యాచరణ చేపట్టాలన్నారు. అదనపు కలెక్టర్ సత్యప్రసాద్, అధికారులు సన్యాసయ్య, సోమశేఖర శర్మ, నూరొద్దీన్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు

ఖమ్మం సిటీ, మే 16: లయన్స్ క్లబ్ ఖమ్మం అధ్యక్షుడిగా ప్రముఖ వైద్యుడు బొల్లికొండ శ్రీనివాసరావు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా లయన్ బత్తుల బసవపున్నయ్య గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. బొల్లికొండ శ్రీనివాసరావు కొన్నేళ్లుగా లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యుడిగా సేవలందిస్తున్నారని అన్నారు. ఈ క్రమంలో ఆయనను అధ్యక్షుడిగా, మరికొందరిని సభ్యులుగా నియమించి కమిటీని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రధాన కార్యదర్శిగా గెల్లా శ్రీరామ్, కోశాధికారిగా అర్తి గోవింద రావు, ఉపాధ్యక్షుడిగా దుర్గానాగేశ్వరరావు, సహాయ కార్యదర్శిగా గుడిపుడి జనార్దన్‌రావులను ఎంపికచేసినట్లు వివరించారు.

PUBLIC NOTICE

Under the instructions of my client M/S Shriram Finance Ltd, **KOTHAGUDEM** Branch Rep. by its Branch Manager it is stated that **Velpula Naresh** S/o. Adinarayana, Aged **:** 36 Years, **Occ:** Tailor, **R/o.** H.No. 7-415, Santhinagar, SC Colony, Wyra Town and Mandal, Khammam District is creating mortgage against his property shown below as security for the proposed trade Loan. If anybody having any objection they can send the objections to me or to my client within **5** days from the date of publication of this notice and further objections if any shall not bind my client.

SHEDULE OF THE PROPERTY

All that the plot No. 138 with its house site to an extent of 145-25 Sq yards or 121.44 Sq.meters in the land bearing Sy.no.87/A and 84/U/2, situated at Somavaram Revenue Village, within in the Municipal limits of Wyra Town and mandal, Khammam District, SRO Wyra, bounded by : **EAST :** 30 feet width Road 22 Feet, **WEST:** Plot No. 143, Place 19.5 feet, **NORTH:** Plot No. 139 of Kommineni Venkateswara Rao 63 feet, **SOUTH :** Place of Mutukula Rajeswara Rao 63 Feet.

PALIVELA GANESH BABU
Advocate, Kothagudem, Bhadradri Kothagudem Dist.,Cell:9849246278
Kothagudem Dt:15.05.2024

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

WANTED

jobs Apply Now!

★ప్రముఖ కంపెనీ BERAR FINANCE లో Recovery Agents మణుగూరు, కొత్తగూడెం బ్రాంచీలలో పనిచేయుటకు కావలెను. అర్హత : డిగ్రీ, అనుభవం : 2 వీలర్ రంగంలో Recovery/ Collection చేసిన అనుభవం కలవానరికి ప్రాధాన్యత ఇవ్వబడును. ఆసక్తి గలవారు సంప్రదించగలరు. సెల్ :8010904737 (Whatsapp)
KMM

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

రోడ్డుపై నిలిచిన ఆర్టీసీ బస్సు..

ప్రయాణికుల ఇబ్బందులు

పెనుబల్లి, మే 16 సత్తుపల్లి డిపో నుంచి ఆర్టీసీ అద్దె బస్సు ప్రయాణికులతో ఖమ్మం బయల్దేరింది. లంకపల్లి సమీప ప్రాంతానికి రాగానే బస్సులో డీజిల్ అయిపోవడంతో రోడ్డుపై నిలిచిపోయింది. దీంతో ప్రయాణికులు ఎండ తీవ్రత తట్టుకోలేక మరో బస్సు లేక తీవ్ర ఇబ్బందులకు గురై అసహనం వ్యక్తం చేశారు. అనంతరం వేరే బస్సు రావడంతో కొంతమందిని ఆ బస్సులో ఎక్కించగా మరి కొందరు ఆటోలు, ప్రైవేటు వాహనాల్లో వెళ్లారు.

గ్రంథాలయానికి పుస్తకాల వితరణ

సత్తుపల్లి టౌన్, మే 16: రోడ్లు, భవనాలశాఖలో ఏఈగా పనిచేస్తున్న రామిశెట్టి శ్రీనివాసరావు, సంధ్య దంపతులు డాక్టర్ బండి పార్థసారథిరెడ్డి ప్రభుత్వ ప్రాంతీయ గ్రంథాలయానికి ఎంతో విలువైన పుస్తకాలను గురువారం వితరణగా అందజేశారు. ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు పోటీ పరీక్షల్లో పాల్గొనేందుకు ఉపయోగపడే విలువైన పుస్తకాలను లైబ్రేరియన్ మల్లికార్జునరావుకు అందజేశారు. వీటితో పాటు జనరల్ నాలెడ్జ్, కరాటే, డిక్షనరీ, స్పోర్ట్స్, కాంపిటీషన్ సక్సెస్, ప్రముఖ ఇంగ్లీష్ రైటర్స్, నవలలు ఇంకా వివిధ రకాల విలువైన పుస్తకాలను అందించారు.

దివ్యాంగులకు వీల్‌చైర్ పంపిణీ

వైరాటౌన్, మే 16: పల్లిపాడుకు చెందిన దివ్యాంగుడు దేశగాని వెంకట్‌కు ఖమ్మం ఆరోగ్య హాస్పిటల్ యజమాని, వైరా లయన్స్ క్లబ్ సభ్యులు కొణతాలపల్లి వేణు రజిని సహకారంతో లయన్స్‌క్లబ్ వైరా ఆధ్వర్యంలో గురువారం వీల్‌చైర్ అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు పెనుగొండ ఉపేంద్రరావు, మీల్స్ అండ్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు, ఫిజియోథెరఫిస్ట్ డాక్టర్ బాబు, వైరా మండల ఐఈడీ కోఆర్డినేటర్ రవి, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కలుపుమందు పిచికారీ చేసిన పశుగ్రాసం మేసి 80 గొర్రెలు మృతి

తిరుమలాయపాలెం, మే 16: కలుపుమందు పిచికారీ చేసిన పశుగ్రాసం మేసి 80 గొర్రెలు మృత్యువాతపడిన ఘటన ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం రాజారంలో గురువారం జరిగింది. బాధితుల కథనం ప్రకారం.. మండలంలోని రాజారంలో కొందరు గొర్రెలపెంపకందారులు జీవాల పెంపకంపై ఆధారపడి జీవిస్తున్నారు. ఈ క్రమంలో గొర్రెల మందలు రాజారం శివారులోని గైగోళ్ల పల్లి వైపు వెళ్లాయి. అక్కడ కోత పూర్తయిన పెసర చేను ఎండిపోయేందుకు ఓ రైతు అంతకుమునుపే కలుపుమందు పిచికారీ చేశాడు. అదే చేలో గొర్రెలు మేత మేశాయి. దీంతో రాజారానికి చెందిన పేర్ల కొమరయ్య, బయన్న, గాలయ్య, లింగయ్యలకు చెందిన 80 గొర్రెలు అస్వస్థతకు గురై మృతిచెందాయి. మరికొన్ని గొర్రెలకు పశువైద్యాధికారులు చికిత్స అందించారు. 80 గొర్రెల మృతితో తమకు సుమారు రూ.12 లక్షలు నష్టం వాటిల్లినట్లు గొర్రెలపెంపకందారులు ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వం పరిహారం అందించాలని కోరారు.

కరెంట్ షాక్‌తో గేదెలు మృతి

వేంసూరు, మే 16: మండల పరిధిలోని భరణిపాడు గ్రామానికి చెందిన బొంతు రామారావు తన రెండు గేదెలను గురువారం ఉదయం మేత కోసం పొలానికి తోలుకెళ్లాడు. మేత మేపుకొని తిరిగి ఇంటి వస్తుండగా పొలం వద్ద కింద పడి ఉన్న విద్యుత్ తీగెలకు గేదెలు తగలడంతో షాక్‌కు గురై అక్కడికక్కడే మృతిచెందాయి. ఒక్కొక్క గేదె విలువ సుమారు రూ.90 వేలు ఉంటుందని, తనకు న్యాయం చేయాలని వాపోయాడు.

రైల్లో 26 కేజీల గంజాయి పట్టివేత

మామిళ్లగూడెం, మే 16: ఒడిశా నుంచి ముంబయి వెళ్తున్న కోణార్క్ ఎక్స్‌ప్రెస్ రైల్లో తరలిస్తున్న గంజాయిని ఖమ్మం ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు గురువారం పట్టుకున్నట్లు ఖమ్మం ఎక్సైజ్ స్టేషన్-1 సీఐ బీ.కృష్ణ తెలిపారు. ఎక్సైజ్ అధికారుల కథనం ప్రకారం.. భువనేశ్వర్ నుంచి ముంబాయి వెళ్తున్న కోణార్క్ ఎక్స్‌ప్రెస్ జనరల్ బోగీలో తమ సిబ్బంది తనిఖీలు నిర్వహిస్తున్న క్రమంలో రెండు సూట్ కేసులు అనుమానాస్పదంగా కన్పించాయని అన్నారు. వాటిని తెరిచి చూడగా వాటిల్లో గంజాయి ఉందని అన్నారు. దీనిని ఎవరు తరలిస్తున్నారనే వివరాలు తెలియరాలేదన్నారు. నిందితులు ఈ బోగిలో గంజాయి పెట్టి మరో బోగిలో ఉండి ఉంటారని భావిస్తున్నట్లు చెప్పారు. స్వాధీనం చేసుకున్న గంజాయిని ఎన్‌ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్ కమిషనర్ గణేశ్, ఎక్సైజ్ డిప్యూటీ